## పరిచయం

*రూపాంతరంచెందిన జీవితం*
*అపరిమితమైన ప్రాధాన్యతగల రూపాంతరం*
*చెందుతున్న అనుభవముతో ఆరంభమౌతుంది*

# గొప్ప రూపాంతరం

## (రోమా 6)

ఆశ్చర్యం గొలుపు రూపాంతరములు నేడు సాధ్యం. టర్బయన్ మీదపడే నీరు చక్రాన్ని త్రిప్పుతూ నీటి శక్తిని విద్యుత్ శక్తిగా రూపొందించుతుంది. మనకంటికి కనబడనంత పరిమాణువులు పట్టణం యావత్తును నాశనం చేయగల న్యూక్లియర్ ఆయుధంగా రూపుదిద్దబడుతుంది. ఒక స్త్రీ బ్యూటిపార్లర్‌కు వెళ్లి తన జుట్టుకో రంగువేసికొని వస్తుంది, డాక్టరు ఆమె ముక్కును చక్కగా దిద్దగలడు, దంతవైధ్యుడు క్రొత్త పండ్లను బిగించగలడు, బార్బర్ షాపులో జుట్టును తగ్గించి క్రొత్త రూపానికి తెస్తారు – ఇది ఏమి రూపాంతరమో!

వీటన్నిటికంటె మహాగొప్ప రూపాంతరాన్ని గూర్చి రోమా 6 మాట్లాడుతుంది. ఒక వ్యక్తి క్రైస్తవుడైనప్పుడు గొప్ప రూపాంతరం జరుగుతుంది. అతడు క్రైస్తవుడు కాకముందు, అతడు దేవుని కృపకు వెలుపటనున్నాడు. క్రైస్తవుడుగా అతడు దేవుని బిడ్డయైయున్నాడు. మునుపు, ఆత్మసంబంధమైన ఆశీర్వాదములు లేనివాడైయున్నాడు, అటు తరువాత క్రీస్తునందు ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదమును అతడు పొందియున్నాడు; పూర్వము అతడు నిత్యశిక్షకు పాత్రుడైయున్నాడు, అయితే అతనికి యిప్పుడు నిత్య జీవమనుగ్రహించబడింది. ఈ గొప్ప రూపాంతరము యొక్క ఒక ముఖ రూపమేమంటే, తనకు తానే సహాయం చేసికోలేనప్పటికిని, రక్షణను దేవుని వరముగా అతడు పొందుతాడు!

అతడు క్రైస్తవుడైనప్పుడు సంభవించే మార్పుయొక్క పరిమాణాన్ని పూర్తిగా అభినందించడానికిగాను పాపియైన మనిషిని పరలోకానికి తగిన వాడైయుండడాని కిగాను మార్పు చెందాలని మనం అర్థంచేసికోవలసియుంది. పాపియై చెడిపోయిన అవిధేయుడైన బిడ్డ. ప్రేమించే, నీతిగల విధేయుడైన దేవుని బిడ్డగా మారవలసియుంది. అయినప్పటికిని దేవుని కృపవలన, ఈ రూపాంతరము జరుగగలదు, జరుగుతుంది. జొలెతీయుడైన (జొలెతేయైన) సీమోను, సుంకరియైన మత్తయి అనువారు సమర్పణతోకూడిన శిష్యులు కాగలిగారు; హింసించినట్టి పౌలు ప్రసంగించే పౌలుగాను; "ఉరిమెడివాడైన యోహాను," ప్రేమించే అపొస్తులుడుగా మారిపోయాడు. "ఒకప్పుడు జారులు … విగ్రహారాధకులు … వ్యభిచారులు … పురుషసంయోగులు … దొంగలు … లోభులు … త్రాగుబోతులు … దోషకులు … దోచుకొనువారునైయుండిన

కొరింథీయులు కడుగ బడి, పరిశుద్ధ పరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడిరి" (1 కొరింథీయులకు 6:9-11) మరియు "దేవుని సంఘమని," "పరిశుద్ధులని" పిలువబడ్డారు (1 కొరింథీయులకు 1:2).

ఈ మార్పును గూర్చిన మూడు సత్యాలను గూర్చి రోమా 6 తెలుపుతుంది.

## ఈ రూపాంతరమేమి?

రోమా 6 దాని మేరను వర్ణిస్తుంది.

*మనము పాపములో ఉంటిమి, కాని యిప్పుడు మనము పాపము విషయమై మృతులమైతిమి.* "కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియుందుమా? అట్లనరాదు. పాపము విషయమై చనిపోయిన మనము ఇకమీదట ఏలాగు దానిలో జీవించుదుము?" అని పౌలు అడుగుతున్నాడు (రోమా 6:1, 2) మనము పాపము విషయమై మృతులుగా ఎంచుకోవలెనని వచనం 11లో కూడా అంటున్నాడు.

మనము పాపమునకు దాసులమైయుంటిమి, యిప్పుడు పాపమునుండి విడిపింప బడ్డాం. మనం రక్షింపబడ్డామని పౌలు అంటున్నాడు. "మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతోకూడ సిలువవేయబడెనని యెరుగుదుము. చనిపోయినవాడు పాపవిముక్తు డని తీర్పుపొందియున్నాడు" (రోమా 6:6, 7). మనమికనేమాత్రము పాపమునకు దాసులుకాకుండునట్లు రక్షింపబడియున్నాం. తరువాత, ఒకప్పుడు వారు పాపమునకు బానిసలుగా ఉండినవారని అయితే వారు పాపమునుండి విడుదల చేయబడినవారని పౌలు రోమీయులకు తెలిపాడు (రోమా 6:17, 18; 6:20, 22తో పోల్చి చూడు).

మనం రక్షించబడినప్పుడు (యోహాను 8:32 చూడు), మనం విడుదలచేయబడి నట్టు రోమా 6 చెప్పినా, మనం సమస్తంనుండి స్వతంత్రులమయ్యామని అది చెప్పలేదు. కాని మనం నీతికి దాసులముగా చేయబడ్డాం (రోమా 6:18) మరియు దేవునికి దాసులమయ్యాం (రోమా 6:22). వాస్తవానికి, పరిపూర్ణ స్వాతంత్ర్యమనేది ఏదీలేదు. స్వాతంత్ర్యము బానిసత్వం అనేవాటికి మధ్య మనుష్యులు కోరుకునేది ఏదీ ఉండదు. తాము దేనికి దాసులైయుండగోరతారో దాన్ని మనుష్యులు కోరుకుంటారు. హెడోన్ట్ సంతోషమే సర్వం అనుకుని తాను పూర్తిగా స్వతంత్రుడనని ఊహించేవాడు నిజానికి తన వాంఛలకు బానిసయైయుంటాడు.

అయితే క్రైస్తవ్యం వలన ప్రయోజనమేమి? క్రైస్తవుడు బానిసయై ఎందుకు బ్రతకాలి? అని ఎవరైనా ఆశ్చర్యాన్ని వ్యక్తంచేయవచ్చు. ఆ ప్రశ్నలకు పౌలు ఎదురుచూచి వాటికి యిలా జవాబిస్తున్నాడు:

> మీరు పాపమునకు దాసులైయున్నప్పుడు నీతివిషయమై నిర్బంధము లేనివారై యుంటిరి. అప్పటి క్రియలవలన మీకేమి ఫలము కలిగెను? వాటినిగూర్చి మీరిప్పుడు సిగ్గుపడుచున్నవారు కారా? వాటి అంతము మరణమే, అయినను ఇప్పుడు పాపమునుండి విమోచింపబడి దేవునికి దాసులైనందున పరిశుద్ధత కలుగుటయే

> మీకు ఫలము; దాని అంతము నిత్యజీవము. ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన యేసుక్రీస్తునందు నిత్యజీవము (రోమా 6:20–23; 6:16తో పోల్చిచూడు).

క్రీస్తును వెంబడించగోరడంలో, సమస్త నిర్బంధాలనుండి లేక అధికారమునుండి ఒకడు సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని కోరడు సరిగదా, అతడు దేవునికి బానిసయై యుండగోరతాడు. అలాటి కోర్కెను ఎందుకు కోరాలి? తత్ ఫలితంగా కలుగబోవు బహుమానంకొరకు! నీతికి దాసుడైయున్నా దానికి కలుగు ఫలితముగా ఒకడు నిత్యజీవాన్ని పొందుతాడు. అతడు పాపపు బానిసగానే కొనసాగినట్టయితే, మరణం తప్ప మరేమియు పొందనేరడు! నీవు ఎవరికి బానిసగా ఉండగోరుతావు?

ఒక వంద సంవత్సరాలు పైబడిన కాలం క్రిందట అబ్రహాం లింకన్ దాస్యం నుండి విడిపించే ప్రకటన చేశాడు. దరిదాపు రెండువేల సంవత్సరాలకు ముందే, సమస్త మనుష్యులు పాపంనుండి స్వతంత్రులయ్యే అవకాశాన్ని ప్రసాదిస్తూ యేసు ఆత్మ సంబంధమైన దాస్యంనుండి విడిపించే ప్రకటన చేశారు.

*గతంలో మనం ప్రాచీన పురుషులమైయుంటిమి, కాని యిప్పుడు మనం నూతన జీవితం జీవిస్తున్నాం.* పౌలు ఈ విషయాన్ని సూచిస్తున్నాడు: “మన ప్రాచీన స్వభావము [పురుషుడు] ఆయనతో కూడ సిలువవేయబడెనని యెరుగుదుము” (రోమా 6:6). “మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు” అని అన్న మీదట అతడలా చెప్పాడు (రోమా 6:4).

## ఈ రూపాంతరం ఎలా జరిగింది?

దేని మూలముగా యిది సాధింపబడిందో రోమా 6లో మనం కనుగొంటాం.

*మనం కృపవలన రక్షింపబడ్డాం:* “ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము” (రోమా 6:23). రక్షణ వరమైయున్నది; గనుక రక్షణ కృపవలన కలిగినదైయుంది. (రోమా 3:24 కూడా చూడు.)

*క్రీస్తు ద్వారా కృపచేతనే మనం రక్షింపబడ్డాం.* “మన ప్రభువైన క్రీస్తు యేసునందు” దేవుడు మనకు నిత్యజీవాన్ని ప్రసాదిస్తాడు (రోమా 6:23). పౌలు యిలా అన్నాడు, “అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమైయుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను. కాబట్టి ఆయన రక్తమువలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయనద్వారా ఉగ్రతనుండి రక్షింపబడుదుము” (రోమా 5:8, 9). రక్షింపబడునంత మంచివారమయ్యేవరకు దేవుడు మనకొరకు వేచియుండలేదు. కాని, మనమింకను పాపులమైయుండగానే మనకొరకు చనిపోవుటకు ఆయన క్రీస్తును అనుగ్రహించాడు.

ఈవిధంగా, యేసుక్రీస్తుద్వారా మన రక్షణ సాధ్యం చేయబడింది. రోమా 6:11 యిలా చెప్పుతుంది, “అటువలె మీరును పాపము విషయమై మృతులుగాను, దేవుని

విషయమై క్రీస్తు యేసునందు సజీవులుగాను మిమ్మును మీరే యెంచుకొనుడి." అంటే, క్రీస్తుకు వెలుపల రక్షణలేనేలేదు.

*మన రక్షణ విశ్వాసంవలన అంగీకరించబడి:* "కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి" (రోమా 5:1). ఎఫెసీ 2:8లో మనమిలా చదువుతాం: "మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు."

విశ్వాసముద్వారా విధేయతచేతనే రక్షింపబడియున్నట్టు కూడా రోమా 6 తేట పరచుతుంది. ఇప్పుడు రోమా 6:17, 18ని గమనించు:

> మీరు పాపమునకు దాసులైయుంటిరిగాని యే ఉపదేశక్రమమునకు మీరు అప్పగింపబడితిరో, దానికి హృదయ పూర్వకముగా లోబడినవారై, పాపమునుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి; ఇందుకు దేవునికి స్తోత్రము.

రక్షణ విధేయత తరువాతనే వచ్చునని ఈ వచనాలు బోధిస్తున్నాయి. పౌలు యిలా అన్నాడు, "మీరు పాపమునకు బానిసలైయుంటిరి" గాని "ఉపదేశక్రమమునకు లోబడిన వారై పాపమునుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి." ఇంతకు క్రమమేమంటే: మొదట పాపమునకు బానిసలు; రెండవది, క్రమమైన ఉపదేశమునకు లోబడుట; మూడవది, పాపమునుండి విడుదల; నాల్గవది, నీతికి దాసులగుట. రోమీయులు విశ్వాసమువలన రక్షింపబడ్డారు, కాని విధేయులయ్యేవరకు వారు రక్షింపబడలేదు. విశ్వాసమునకు విధేయులగుటవలన వారు రక్షింపబడ్డారు (రోమా 1:5; 16:26), "ప్రేమవలన కార్యసాధకమగు విశ్వాసము" ద్వారా (గలతీయులకు 5:6).

వారు ఏమిచేశారు? వారు "ఉపదేశ క్రమమునకు లోబడాలని" రోమా 6:17 అంటుంది ("form of doctrine"; KJV). అది వారికి అప్పగింపబడింది. దానికి అర్థమేమి? రోమా 6:3–5 దానికి బదులిస్తుంది:

> క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలుపొందుటకై ఆయనతోకూడ పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణముయొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగలవారమైనయెడల, ఆయన పునరుత్థానముయొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యము గలవారమైయుందుము.

సువార్త క్రీస్తు మరణము, సమాధి, పునరుత్థానములకు ప్రాధాన్యతనిస్తుంది. పౌలు యిలా రాశాడు:

> మరియు సహోదరులారా, నేను మీకు ప్రకటించిన సువార్తను మీకు తెలియపరచుచున్నాను, మీరు దానిని అంగీకరించితిరి, దానియందే నిలిచియున్నారు. మీ విశ్వాసము వ్యర్థమైతేనే గాని, నేను ఏ ఉపదేశ రూపముగా సువార్త మీకు ప్రకటించితినో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొనియున్న యెడల ఆ సువార్తవలననే మీరు రక్షణ

పొందువారైయుందురు. నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని, అదేదనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మనపాపములనిమిత్తము మృతిపొందెను, సమాధిచేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను. ఆయన కేఫాకును, తరువాత పండ్రెండుగురికిని కనబడెను (1 కొరింథీయులకు 15:1–5).

క్రొత్త నిబంధన కూడా సువార్తకు లోబడాలని చెప్తుతోంది (2 థెస్సలొనీకయులకు 1:8, 9; 1 పేతురు 4:17, 18; రోమా 10:16).

మరణము, సమాధి, పునరుత్థానాలను ముఖ్యాంశాలుగా సూచించే సువార్తకు ఒకడు ఎలా లోబడగలడు? దానికి జవాబు: బాప్తిస్మం పొందడం వలన! మన బాప్తిస్మం క్రీస్తు మరణం, సమాధి, పునరుత్థానాల రూపచిత్రమైయుంది. అయినా, అది అంతకంటే మించినదైయుంది. మనం బాప్తిస్మం పొందినప్పుడు, మనం క్రీస్తుతో పాలుపొందుతాం, ఆయన మరణ, సమాధి, పునరుత్థానాలలో పాలుపొందినవారమై యుంటాం. మనం బాప్తిస్మం పొందినప్పుడు, మనం క్రీస్తు మరణంలోనికి బాప్తిస్మం పొందాం. మనం క్రీస్తుతో సమాధిచేయబడ్డాం; మనం క్రీస్తుతో కూడ లేపబడినవారమైయున్నాం. ఈ విధంగా, మనం బాప్తిస్మం పొందినప్పుడు, సువార్తకు లోబడ్డాం. మరియు అప్పుడు – దానికి ముందుకాదు – మనం రక్షింపబడ్డాం. రక్షింపబడడానికి బాప్తిస్మం అవసరం, రోమీయులు లోబడిన ఉపదేశ క్రమంలో బాప్తిస్మం చేర్చబడింది.

బాప్తిస్మం ఒక్కటే రక్షించలేదనుకో. విశ్వాసానికి ఫలితంగా బాప్తిస్మం వస్తుంది. విశ్వాసం లేకుంటే, అది అర్థరహితమౌతుంది (కొలస్సీయులకు 2:12). బాప్తిస్మం మారుమనస్సు తరువాత వస్తుంది. మరియు మారుమనస్సు లేకుంటే, అది నిష్ప్రయోజనమౌతుంది (అపొస్తలుల కార్యములు 2:38; 17:30). విశ్వాసము, మారుమనస్సు లేకుండ బాప్తిస్మం రక్షించదు. సువార్తకు లోబడునట్లు బాప్తిస్మం పొందనొల్లకుంటే, విశ్వాసముగాని, మారుమనస్సుగాని రక్షింపలేదు!

## ఈ రూపాంతరము యొక్క ఫలితాలేవి?

దాని *పరియవసానాలను* రోమా 6 తెలుపుతోంది.

*రూపాంతరము నూతన జీవమందు ఫలిస్తుంది.* “నూతన జీవము పొందిన వారమై” నడుచుకొంటున్నట్టు పౌలు చెప్పాడు (రోమా 6:4). “పాపము విషయమై మృతులుగాను దేవుని విషయమై సజీవులుగాను ఎంచుకోవాలి” (రోమా 6:11). ఇందులో గుప్తమైయున్నదేమంటే, మనం క్రైస్తవులమైనప్పుడు, దేవుని కుటుంబంలోనికి దేవుని పిల్లలుగా మరల జన్మించాం.

ఈ గొప్ప రూపాంతరం వస్తుంది – లేక రావలసియుంటుంది – మారిన జీవితంలో. అయినా, క్రైస్తవుని జీవితం మారడమనేది అతనికి విడిచిపెట్టబడింది.

ఈ అధ్యాయంలో పౌలు ఏమిచెప్పాడో దానిమీద తన శ్రోతలు ఎలా వాదించడానికి వీలుంటుందో రెండు విషయాలను సూచిస్తున్నాడు.

తాను ఎదురుచూచే ఒక వాదన ఏమంటే – మనం కృపవలన రక్షింపబడినట్ట యితే, మరియు పాపము ఎక్కడ విస్తరించెనో కృప అక్కడ విస్తరించినట్టయితే, నీవన్నట్టు

[రోమా 5:20], ఎక్కువ కృపవిస్తరించునట్లుగా, మనం మరి ఎక్కువ పాపం చేయాలి (రోమా 6:1). ఈ ప్రతిపాదన చేయడంలో వారి ఉద్దేశం ఎక్కువ పాపం చేద్దామని కాదు, కాని ధర్మశాస్త్రంవలన గాక, కృపచేతనే రక్షింపబడతారనే నిర్బంధం తప్పైయుండాలని సూచించడమైయుంటుంది.

వారి వాదానికి పౌలు యిలా ప్రత్యుత్తరమిస్తున్నాడు: "లేదు, పాపంనుండి విడుదల పొందినవారు యికనేమాత్రం పాపములో నిలిచియుండతగదు అన్నట్టు." "పాపము విషయమై చనిపోయిన మనము ఇకమీదట ఏలాగు జీవించుదుము?" (రోమా 6:2).

ఇంకొక వాదానికి పౌలు జవాబేమంటే, "నీవు అన్నట్టు మనం ధర్మశాస్త్రం క్రింద లేకున్నట్టయితే [రోమా 6:14], పాపం చేయకుండడానికి ఏ బాధ్యతాలేనివారమై స్వతంత్రులమైయుంటాం. ధర్మశాస్త్రం క్రింద గాక కృప క్రింద ఉన్నందున, మనం పాపము చేయవచ్చునా?" (రోమా 6:15). పౌలు జవాబు: "లేదు, మన స్వాతంత్ర్యం బాధ్యతతో కూడింది గనుకను, మరియు, పాపాన్ని సేవించడంలో మనం కొనసాగినట్టయితే, మనం ఏమాత్రం స్వతంత్రులం కాక పాపమునకు దాసులమైయుంటాం."

గనుక, ఈ అధ్యాయం యొక్క అభ్యాస సంబంధమైన ప్రాముఖ్యత ఏమంటే, క్రైస్తవుడు మారిన జీవిత విధానంలో నడవాలి అనేది. క్రైస్తవుడు ఎందుకు పాపం చేయకుండ మారిన జీవిత మాదిరిలో నడవాలో ఒప్పించే పలు కారణాలను పౌలు యిస్తున్నాడు: (1) క్రైస్తవుడు పాపమునుండి విడిపించబడ్డాడు గనుక పాపంచేయకుండాలి (రోమా 6:2, 9–11). పాపము యొక్క శక్తి, అధికారము, మరియు దోషమునుండి మనం విడిపించబడ్డాం. తప్పక మనం పాపంలో కొనసాగి తిరిగి బానిసత్వంలోనికి చేరుకో కూడదు. (2) క్రైస్తవుడు నూతన జీవితం జీవిస్తాడు గనుక అతడు పాపము చేయకూడదు (రోమా 6:4). మార్పు జరిగింది; అతడు మరల జన్మించాడు, నూతన జీవము నూతన ప్రమాణాలకు పిలుపునిస్తుంది. (3) క్రైస్తవుడు పాపం చేయకూడదు ఎందుకంటే అతడు యిప్పుడు దేవుని సేవకుడైయున్నాడు, దేవుని బానిస (రోమా 6:18). గనుక అతనికి యిప్పుడు దేవుని సేవించి ఆయనకు లోబడవలసినవాడైయున్నాడు. (4) క్రైస్తవుడు పాపముచేయకూడదు ఎందుకంటె అతడు పాపం చేస్తే నశించిపోతాడు (రోమా 6:21–23).

## ముగింపు

అలాటప్పుడు, రూపాంతరంపొందిన మనుష్యుడు ఎలా జీవించాలి? తప్పనిసరియైన రెండు విషయాలు దీనిని సంగ్రహం చేస్తున్నాయి:

*మొదటిది,* "కాబట్టి శరీర దురాశలకు లోబడునట్టుగా చావునకు లోనైన మీ శరీరమందు పాపమును ఏలనియ్యకుడి" (రోమా 6:12ను; 6:13తో పోల్చు). తన జీవితాన్ని ఎవరు లేక ఏది కట్టుబాటు చేయాలో చెప్పే అధికారం క్రైస్తవునికి ఉంటుంది. తాను పాపముచే వశపరచుకొనబడకుండునట్లు నిశ్చయపరచుకునే బాధ్యత క్రైస్తవునికి ఉంది: "నా దేహంమీద ఎవరు – లేక ఏది – ఏలుబడిచేస్తుంది అని తీవ్రంగాను, జాగ్రత్తగాను, మనస్సాక్షి పూర్వకంగాను నిన్ను నీవే ప్రశ్నించుకో. ప్రభువు నన్ను డైరెక్ట్ చేస్తున్నారా? లేక పాపము నాపై ఏలుబడిచేస్తూ నా చర్యలను నియంత్రిస్తుందా?"

*రెండవది,* "మృతులలోనుండి సజీవులమనుకొని మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుడి" (రోమా 6:13, 6:19తో కూడా పోల్చు). వ్యతిరేకరూపంగా, మనం పాపపు శంఖారావపు గీతాన్ని మనం ప్రతిఘటించాలి. అయితే అది మాత్రమే చాలదు. అనుకూలమార్గంనుండి, మనం సంపూర్ణంగా ప్రభువునకు సమర్పించుకున్న వారమైయుండాలి. "నా జీవితాన్ని తీసికొని దాని ఉండనిమ్ము" అనే పాట ఈ విషయాన్ని సరిగా చెప్పుతొంది:

నా జీవితాన్ని తీసికొని, ప్రభువా,
అది నీకు సమర్పణగా ఉండనిమ్ము;
నా కరములు గైకొని,
నీ ప్రేమ ఉత్సాహశక్తితో కదులనిమ్ము.

నా చిత్తముగైకొని నీదిగా చేసికొమ్ము,
ఇకనెన్నడు అది నాదైయుండదు.
నా హృదయాన్ని గైకొను, అదియు నీ సొంతమే,
అది రాజరీకపు సింహాసనమగును.

నా ప్రేమను, నా ప్రభువా గైకొను; నేను పోస్తున్నా
దాని ధనాగారమైన నీ పాదము చెంత;
నన్ను గైకొను, నేనలాగుంటాను
ఎల్లప్పుడు, సమస్తము నీకు మాత్రమే.

గొప్ప రూపాంతరము, మారిన జీవితమందు ప్రతిఫలించినట్టయితే, కడకు నిత్యజీవముగా ప్రతిఫలిస్తుంది. రోమా 6:23 యిలా అంటుంది, "ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము; అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము." నిత్యజీవమనేది వరము; అది కృపవలన కలుగుతుంది. అయినా, క్రైస్తవుడు తన జీవితాన్ని మార్చుకొన నిరాకరించి, లోకములోనికి వెళ్లినట్టయితే, కేవలం మరణమే వస్తుంది. (2 పేతురు 2:20 చూడు.)

నీ "ప్రాచీన పురుషుని" విషయమై అలసటచెందావా? ఒకవేళ వృద్ధిచెందడంలో నీవు వేసారిపోయావేమో, "స్వయం అభివృద్ధి" పుస్తకాలను [ప్రయోగింప] ప్రయత్నించావా? "నూతన పోలికను" ఉత్పత్తి చేయ కృషి చేశావా? శ్రేష్ఠమైన జీవితవైఖరి, ఎక్కువ ఆరోగ్యకరమగు ఆహారం, వ్యాయామము? భౌతికమైన పార్పులే కావచ్చా?

అది ఏమైనా సరే, నీకు అవసరమైనది రూపాంతరం చెందడమే! నీ "ప్రాచీన పురుషుని" వదులుకొని క్రీస్తునందు "నూతన పురుషునిగా" రూపొందు! యేసునందు నమ్మికయుంచు, నీ పాపముల విషయంలో మారుమనస్సు పొందు, నీ పాపముల క్షమాపణ నిమిత్తము క్రీస్తులోనికి బాప్తిస్మంపొందు! నీవు నూతనమైన వ్యక్తివౌతావు – మృతుడవుగాక సజీవుడవై, పాపపు బానిసవు కాక, నీతికి బానిసవై, క్రొత్తగా జన్మించినవాడవై, దేవుని కుటుంబంలో నీవొక నూతన వ్యక్తివౌతావు. అప్పుడు, నీ యజమానుడు కోరే మారిన జీవిత మాదిరిలో నీవు నడుస్తూ ఉంటావు. దానివలన నీకు వచ్చు బహుమానం నిత్యజీవం, శాశ్వతంగా దేవునితో పరలోకమందు నిత్యనివాసం!